విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, నవంబరు 2025

సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్



విశాలాంధ్ర-గుంతకల్లు: ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిం చేందుకే ప్రజా దర్బార్ అని ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం అన్నారు. పట్టణంలోని స్థానిక శ్రీచక్ర అపార్ట్మెంట్ నందు శు క్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు అర్జీలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కష్టాలు తెలుసు కునేం దుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి వారి సమస్యలు తెలు సుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో గుంతకల్ మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, టీడీపీ జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ హిమబిందు, పట్టణ అర్జీదారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 16వ తేదీన ఆదివారం ఉరవకొండ విశ్రాంతి ఉద్యోగల సంఘం ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు క్రిష్టప్ప తెలిపారు. శుక్రవారం ఉరవకొ ండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుశీల నేత్రాలయం, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ కర్నూలు వారిచే నిర్వహిస్తున్న ఈ ఉచిత శిబిరంలో ప్రభుత్వ ఉద్యోగులు మరియు విశ్రాంతి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ ఉన్నవారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి మూడు గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని వివరాలకు 99890,39099 ఫోన్‌కు సంప్రదించాలన్నారు.

సాంకేతిక రంగం అభివృద్ధితోనే దేశాభివృద్ధి



విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : మాజీ ప్రధాని నెహ్రూ సాంకేతిక రంగం అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు పేర్కొ న్నారు. అనంతపురం విశ్వవిద్యాలయంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పరిపాలన భవనములో,కళాశాల ఆవర ణంలో ఘనంగా నిర్వహించారు. జేఎన్‌టియు. కళాశాల ఆవరణం లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి ఉపకులపతి, ఓ ఎస్ డి వీసీ ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య ,యూని వర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. వీసీ మాట్లాడుతూ పరిశోదనాత్మకంగా ఆలోచించిన ప్పుడు నూతన ఆవిష్కరనలకు అవకాశం ఉంటుంది అన్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు.

రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-గుత్తి: ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2002 ఎలక్టోరల్స్, 2025 ఎలక్టోరల్స్‌కు సంబంధించిన మ్యాపింగ్ పై రాష్ట్ర స్థాయిలో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా అధ్యక్షతన ఈసీఐ అధికారుల ద్వారా ఏఈఆర్ఓలకు, సూపర్ వైజర్ల కు, బిఎల్‌వోలకు గుత్తి మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్ రాంబాబు, టిపియస్ మారుతి ప్రసాద్ మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహల్, బొమ్మనహాళ్ గ్రామాలలో శుక్రవారం రీ సర్వేపై గ్రామ సభలు నిర్వహించారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత నాయక్ మాట్లాడుతూ జాయింట్ ఎల్ పీఎం కింద పడిన సర్వే నెంబర్లల్లోని రైతులు కలిసి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచిం చారు. నేటితో గ్రామసభలు ముగిశాయని గ్రామ సభలో వచ్చిన అర్జీలను త్వరతగతిన పరిష్కరిస్తా మన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకిషన్, సీనియర్ అసిస్టెంట్, గ్రామ సర్వేయర్ ఎర్రిస్వామి, వీఆర్వో సురేంద్ర, యుగంధర్,, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన మండల కన్వీనర్‌గా వన్నా రెడ్డి



విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని కనేకల్ క్రాస్ నందు కనేకల్ మండల నూతన కన్వీనర్ యరగుంట అక్కిరెడ్డి వన్నారెడ్డి నియామకం అయిన సందర్భంలో టీడీపీ నాయకులు అందరూ భారీగా క్రాస్ నందు సమావేశం అయ్యారు, అందరూ బైక్ ర్యాలీగా కనేకల్ క్రాసింగ్ నుండి రాయదుర్గం వరకు తరలి వెళ్తున్నామని తెలిపారు. నూతన టీడీపీ మండల కన్వీనర్ వన్నా రెడ్డి మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనకు అప్పగించినందుకు రాయదుర్గం ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అలాగే సీనియర్ మండల కన్వీనర్ రాలెప్ప అన్నకు రాష్ట్ర ఉప్పర చైర్మన్ ఆనంద్ అన్నకు పేరుపేరునా నాయకులు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహణ



విశాలాంధ్ర-అనంతపురం: ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు వరల్డ్ హెరి టేజ్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్‌పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్‌ను షెడ్యూల్‌కు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఈనెల 19వ తేదీన నగరంలోని కలెక్టరేట్ నుంచి పీఎస్కే మ్యూజియం వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించాలని, ఈనెల 20వ తేదీన పిఎస్కే మ్యూజియంలో కాయిన్స్ అండ్ స్టాంప్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. 21వ తేదీన పద్య పటన పోటీలు, 22వ తేదీన వ్యాసరచనతో పోస్టర్ తయారీ, 23వ తేదీన మినియేచర్ ఆర్ట్ క్రాఫ్ట్, 24వ తేదీన జిల్లా సంప్రదాయ వంటకాలను అనంతపురం పిఎస్కే మ్యూజియంలో, 25వ తేదీన కలెక్టరేట్ రెవెన్యూ భవనం లో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేసి వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్‌ను విజయవంతం చేయాలని ఆదేశించారు. గైడ్స్ ఏర్పాటు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎటర్నల్ అనంత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్కియాలజీ ఏడి స్వామి నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, నగరపా లక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకీర్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ పద్మనాభరెడ్డి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఇంటాక్ మెంబర్లు జూటూరు షరీఫ్ రియాజుద్దీన్, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, డిస్కవరి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలో పలు సమస్య లుపై శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి సీపీఐ నాయకులు వినతి పత్రం సమర్పించారు. నార్పల ప్రభుత్వ ఆసుపత్రికి మండలంలోని పుట్లూరు, బుక్కరాయసముద్రం తాడిమర్రి మండలం నుంచి ప్రజలు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తు పోతుం టారు. ఈ ఆసుపత్రిలో ఒక డాక్టర్ సరిపోవడం లేదు. డాక్టర్ల బృందం అదనంగా పెంచాలి, రాత్రి పూట డాక్టర్‌ను ఏర్పాటు చేయాలి. ఈ ఆస్పత్రి 30పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలి. కొత్త బస్టాండ్ నుంచి నార్పల క్రాస్ వరకు అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. డామేజ్ అయిన రోడ్డు మరమ్మతులు చేయాలని కోరారు. సీపీఐ కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే కాలనీలో సీసీ రోడ్లు సైట్ కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. ఇల్లు లేని నిరుపేదలకు ఇట్టి స్థలం మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్, సహాయ కార్యదర్శి సాకే సుధాకర్ ,రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, సీపీఐ సీనియర్ నాయకుడు నాగరాజు, ఉమాపతి నారాయణప్ప సూరి, పెద్దక్క సుందరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో సమస్యలు వెల్లువ

విశాలాంధ్ర - నార్పల: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాల యంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా నార్పల మండల కేంద్రంలో వీధిలైట్లు, శానిటేషన్ సమస్యలపై పలు పత్రికల్లో, పలువురు అర్జీ రూపంలో ఇప్పటికే చాలాసార్లు ఫిర్యాదు చేశారు. అయినా కూడా మీలో మార్పు రావట్లేదు ఎందుకు మీరు పని చేయట్లేదు అని పంచాయతీ కార్యదర్శిపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అసహనం వ్యక్తం చేశారు. ఇష్టం ఉంటే పని చేయండి లేకపోతే మీరు వెళ్ళండి ప్రజ సమస్యలు తీర్చకపోతే మీరు ఎందుకు అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా అధికారులు ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. టీడీపీ జిల్లా నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు, సొసైటీ చైర్మన్ మహేష్ నాయుడు, నార్పల తహసిల్దార్ అరుణ కుమారి, ఎంపీడీవో మమతా దేవి, పంచాయతీ కార్యదర్శి శ్యామల, మండల వ్యసాయ అధికారి చన్న వీర స్వామి, వీఆర్వో శివరామ్, సీఐ కౌలుట్లయ్య, నార్పల ఎస్సై సాగర్, ట్రైనింగ్ ఎస్సై గౌతం,జనసేన మండల కన్వీనర్ గంజి కుంట రామకృష్ణ, వాల్మీకి డైరెక్టర్ కుళ్ళాయప్ప, పిఎల్ లక్ష్మీనారాయణ, గూగూడు జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు మధ్యంతర భృతిని ప్రకటించండి



విశాలాంధ్ర-శెట్టూరు: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యా యులకు 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాల ల్లో ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్‌టీయూ మండల నాయకులు మల్లిఖార్జున గౌడ్, మంజునాథ్, రామ్ శేఖర్, మంజుల వాణి, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రజకులకు వృత్తి పరికరాలను పంపిణీ చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: రజకులకు వృత్తిపరమైన పరికరాలను పంపిణీ చేయండని రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై.రామాంజనేయులు ప్రభు త్వాన్ని కోరారు. శుక్రవారం అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన అప్పిలేట్ అధికారి జి.రామ సుబ్బారెడ్డిని రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై.రామాంజనేయులు మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం వై.రామా ంజనేయులు మాట్లాడుతూ ఆదరణ 3.0 పథకం రజక సమాజానికి ఎంతో ఉపయో గకరమని, ప్రతి రజక కుటుంబానికి వృత్తిపరమైన పరికరాలను ఆదరణ పథకం ద్వారా అందజేయాలని కోరారు. జిల్లాలో అనేక చోట్ల దోబీఘాట్ లేక రజకులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల దోబీఘాట్ ఉండి, మరమ్మతులు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.రజకులకు కావలసిన ధోబిఘాట్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తొందరగా నిధులు విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజాదర్బార్‌లో సమస్యల వెల్లువ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రజా దర్బార్‌ను శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను వెల్లగక్కడంతో వేదిక వద్ద పిర్యాదుల వెల్లువ కనిపించింది. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, అర్జీదారులు మళ్లీ మళ్లీ తిరగకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకుఆదేశించారు. శ్రీ చైతన్య టెక్నో విద్యాసంస్థ విద్యార్థులు నాసా ప్రాజెక్ట్‌లో భాగంగా విశేష ప్రతిభ కనబర్చడంతో, 14 మంది విద్యార్థులకు ప్రిన్సిపల్ రామకృష్ణ సమక్షంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు సర్టిఫికెట్లు అందజేశారు.

కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కార్యకర్తలను ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని, ఏ కష్టం వచ్చినా అర్ధరాత్రి అయినా తమ ఇంటి తలుపులు కార్యకర్తల కోసం తెరిచే ఉంటాయని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం కళ్యాణదుర్గంలోని ప్రజావేదికలో నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామ కన్వీనర్లు, గ్రామ కమిటీ సభ్యులు, క్లస్టర్లు, యూనిట్ ఇంచా ర్జులతో ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేనితో పాటు పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్, టీడీపీ సీనియర్ నేతలు కరణం రామ్మోహన్ చౌదరి, మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలి నేని మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేశాలు తిరిగి లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చి రాష్ట్ర అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మంచి నడవడికతో ఉండి పార్టీ గౌరవాన్ని నిలబెట్టాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

మండల కన్వీనర్‌గా కాలువ సన్నన్న ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - గుమ్మగట్ట: రాయదుర్గం పట్టణంలోని మధ్యానేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,పార్టీ అభిమానులు,కార్యకర్తల సమక్షంలో శుక్రవారం కాలువ సన్నన్న టీడీపీ పార్టీ మండల కన్వీనర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. 2021లో జడ్పీటీసీగా పోటీచేసినా పార్టీ అధిష్టానం ఎన్నికలకు సుముఖత చూపకుండా వాటిని బహిష్కరించడంతో ఓటమిచెందారు. మండలంలో ప్రతి ఒక్కరి కష్టాన్ని తెలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ పట్ల ఆకర్షి తులయ్యేటట్లు చేయడంలో చాణుక్యత ప్రదర్శించి సఫలీకృతులయ్యారు.కాల్వ శ్రీనివాసులు విజయానికి నిర్విరామంగా కృషిచేసి ప్రజలందరి మన్ననలు పొందిన సన్నన్న మృదుస్వభావిగా, స్నేహశీలిగా,అజాత శత్రువుగా మండలం లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు అందరినీ కలుపుకు నిపోయే స్వభావం ఉన్న కారణంగా గత కొన్ని నెలల క్రితం కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఏకగ్రీవంగా ప్రతిపాదించబడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గిరిమల్లప్ప, సర్పంచ్ నాగరాజు,కేపిదొడ్డి నాగరాజు, బేలోడు సంజీవ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలి : ఎస్‌టీయూ

విశాలాంధ్ర - అనంతపురం టౌన్: ఉమ్మడి జిల్లాలోని లెక్చరర్స్ సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించాలని ఎస్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. శు క్రవారం మండలంలోని వివిధ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథ మిక పాఠశాల ల్లోని విద్యారంగా సమస్యలను సేకరిస్తూ ఉపాధ్యాయుల నుండి ఎస్‌టీయూ సభ్యత్వ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, బాబ్జి నాయక్,వెంకటేష్, కాళిదాసు రాజు,సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఈ-పంట నమోదు ప్రదర్శన

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద ఈ-క్రాప్ నమోదు వివరాలను నేటి నుంచి మూడు రోజులపాటు ప్రదర్శి స్తామని వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ సీజనులో మండల వ్యాప్తంగా వివిధ రకాల పంటలు వేసిన రైతుల పొలాలు, బీడుగా ఉన్న పొలాల వివరాలను ఈనెల 13వ తేదీ వరకు ఈ- పంట యాప్‌లో నమోదు పూర్తి చేశామన్నారు. రైతులు వారి వివరాలను పరిశీలించుకుని తప్పుల మైనా ఉంటే రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా సవరించు కోవాలన్నారు. అన్ని వివరాలు సక్రమంగా ఉంటే ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను లబ్ధి పొందుతారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన మండల స్టోర్ డీలర్ల సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాల యంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో శు క్రవారం నూతన డీలర్ల సంఘం ఎన్నుకున్నారు. మండల స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా మధురాజు, ఉపాధ్యక్షుడిగా కాకర్ల మహేష్, కార్యదర్శిగా నంద్యాల రామాంజనేయులు, కోశాధికారిగా రాంగోపాల్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, డీలర్లు బొట్టు నాగ శేఖర్, నరసింహ చౌదరి, చిట్టిబాబు , మాయ కుంట్ల నారాయణస్వామి జాఫర్ పాల్గొన్నారు.

ఎంపీడీవోగా చల్ల రాధాక్రిష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర - విడపనకల్లు : విడపనకల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవోగా చల్ల.రాధాక్రిష్ణ బాధ్యతలు స్వీకరించారు. శు క్రవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యలకు వేగంగా స్పందించేందుకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఎంపీడీ వో బాధ్యతల్లో ప్రధానంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, పథకాల అమలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, నిధుల వినియోగాన్ని పర్యవేక్షించడం, ప్రజాప్రతినిధులతో సమన్వయం వంటివి ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సత్యబాబు, పరిపాలన అధికారి భాస్కర్ బాబు, పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి సిబ్బంది,పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లడ్డూలో కల్తీ జరిగితే సిట్ వాస్తవాలు ప్రకటించాలి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-ఉరవకొండ: తిరుమల లడ్డూపై ఆధారాల్లేని ఆరోపణలు చేస్తూ లేని కల్తీ జరిగిందంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచా రంపై ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం వైసీపీ నేతలపై కక్ష సాధింపు రాజకీయాల కోసం చివరకు దేవుడినీ రాజకీ యాల్లోకి లాగడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. నెయ్యి నాణ్యత పై టీటీడీ ఈవో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ తలో మాట మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఎమ్మెల్సీ ఆక్షేపించారు. లడ్డూ ప్రసాదంపై ఆధారాలుంటే నేరుగా సిట్ అధికారులే ఆ వివరాలను ఎందుకు భయటపెట్టడం లేదని సూటిగా ప్రశ్నించారు. ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు వ్యవహారంపై ఇకనైనా అవాస్తవాలు ప్రచారం చేయడం ప్రభుత్వం మానుకోవాలని ఆయన హితువు పలికారు.

కబడ్డీ పోటీలకు కేజీబీవీ విద్యార్థినీలు ఎంపిక

విశాలాంధ్ర-కూడేరు: అంతర్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కూడేరు కేజీబీవీ పాఠశాల విధ్యార్థినీలు 69వ స్కూల్ గేమ్స్‌లో భాగంగా జరిగిన అండర్ 14/17 అంతరాష్ట్ర కబడ్డి పోటిలకు ఎంపికయ్యారు. ఈ నెలలో అండర్ 14 విధ్యార్థినీయులుకు 22 నుండి 24 వరకు క్రిష్ణ జిల్లా నోబుల్ కాలేజ్ మచిలీపట్నం జరుగుతాయని. ఇద్దరు కేజీవిబి విధ్యార్థినియులు. బానుశ్రీ, అక్షిల్ అలాగే అండర్ 17 విభాగం లో ఇద్దరు విధ్యార్థినియులు 22 నుండి 24 వరకు కర్నూల్ జిల్లాలో జరుగుతాయి. నందు, ప్రియ, నవ్యశ్రీ పాల్గొంటారు అని పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి విలేకరులకు తెలిపారు.

ఉద్యోగుల సహకార సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం : అనంతపురం ఉమ్మడి జిల్లా ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ ఉద్యోగుల యూనిటీ ఎన్నికలు ఈనెల 16తేదిన రఘువీరా టవర్స్ ఎదురుగా ఉన్న ఏడిసిసి బ్యాంక్ ప్రధాన కార్యాలయ ఆవరణలో గల సహకార ఉద్యోగుల స్టాఫ్ సొసైటీ కార్యాలయం నందు జరుగును ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ ఈనెల 16 తేదీన ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగును పోలింగ్ అయిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమగుండని ఓట్ల లెక్కింపు తర్వాత ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తామని ఎన్నికల అధికారి లీలావతిమ్మ తెలిపారు. జిల్లాలోని అన్ని కోపరేటివ్ సొసైటీలో పనిచేస్తున్న సభ్యులందరూ ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో సజావుగా జరుగుటకు అన్ని కట్టేదిట్టమైన చర్యలు తీసుకోవడం అయినదని ఎన్నికల పూర్తిగా రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగును సభ్యులు ఎటువంటి అనుమానాలుకు మరియు అపోహలకు లోను కాకుండా ప్రతి ఒక్కరు వారి యొక్క విలువైన ఓటును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది పోలింగ్ బూత్ లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించమని సభ్యులు గమనించగలరని సభ్యులందరూ ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవడానికి ప్రశాంత వాతావరణం కల్పించుటకు సహకారం అందించాలని ఎలక్షన్ ఆఫీసర్ లీలావతి కోరారు.

టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం



విశాలాంధ్ర-అనంతపురం : ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ, టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వ మైన సౌకర్యం, విశ్వసనీయత, సవా హామీని అందిం చేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా,ఈవీ మెగాచా ర్జర్‌ల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీ లక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదు ర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు,పట్టణ జనస మ్మర్ధ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారి డార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా. ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్ళప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రా ల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్‌లు ఉన్నాయన్నారు. వోల్ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్‌లను ప్రారంభించడానికి టాటా.ఈవీతో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిలో తెలం గాణ, కర్ణాటక రాష్ట్రాల రాజధానులను అనుసంధా నిస్తూ, టాటా.ఈవీ ఈ మార్గంలో రెండు మెగాచార్జర్లను ప్రారంభించిందన్నారు. టాటా.ఈవీ వోల్ట్రాన్ మెగా చార్జర్, బీచుపల్లి, టాటా.ఈవీ-వోల్ట్రాన్ మెగాచా ర్జర్, అనంతపురం ఈ చార్జింగ్ కేంద్రాలు హైదరాబాద్ -బెంగళూరు జాతీయ రహదారిలో సుమారు 170 కిమీ, 340 కిమీ దూరాల వద్ద ఏర్పాటు చేయ బడ్డాయని, ప్రతి స్టేషన్‌లో ఆరు అధిక విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశు భ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

ప్రజాగళాన్ని అణిచేస్తామంటే సహించం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం దిగొచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాగళాన్ని అణచివేస్తామంటే సహించేది లేదని, బంతిని ఎంత గట్టిగా కొడితే అంతే గట్టిగా తిరిగొస్తుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎ.నారాయణపురం పంచాయతీ తపోవనం సర్కిల్‌లో యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి శిబిరంలో సంతకాలు సేకరించారు.

టీడీపీ మండల కన్వీనర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని వసగుడ్డ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కురుబ వన్నూరు స్వామి తిమ్మాపురం బుజ్జి మండల కన్వీనర్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న మోహన్ రెడ్డికి శుక్రవారం ఘన సన్మానం చేశారు.

యువత పారిశ్రామిక వేత్తలుగా మారాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: యువత పారిశ్రామిక వేత్తగా ఎదగాలనిడిగ్రీ విద్యార్థులు సరికొత్త ఆలోచనలకు పదును పెట్టడం ద్వారానే ఉద్యో గ, ఉపాధి అవకాశాలువస్తాయని, తద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకుదోహదప దతాయని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) మరియు కేంద్ర సూక్ష్మ ,చిన్న ,మరియు మధ్య తరహ సంస్థల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి జిల్లా కోఆర్డినేటర్ శ్రావణి, కళాశాల కోఆర్డినేటర్ బాలగంగాధర్ తిలక్, అధ్యాపకులు బసెట్టి క్రిష్టయ్య పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, నవంబరు 2025

నిర్లక్ష్యం నీడలో వైద్యులు..!

డాక్టర్‌పై చర్యలు తీసుకోండి
సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న కొందరు వైద్యులు నిర్లక్ష్యం వీడి రోగులకు సేవలు చేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్, ఏఐటీయుసి జిల్లా నాయకులు మధు నాయక్, పట్టణ కార్యదర్శి ఎస్ కె లియాకత్ అలీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నేలపై కూర్చుని వైద్యులు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన రాణి అనే మహిళకు నరసింహులు (వాచ్మెన్) సెలెన్ పెట్టడం ఏంటీ వారి పరిమితులు ఏంటని సూపర్డెంట్ డా.విజయలక్ష్మి ని నిలదీశారు. కొందరు. వైద్యులు చేసే దుశ్చర్యలు చెప్పడానికి వీలు లేనంతగా ఉన్నాయని,డ్యూటీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే విషయంపై సూపర్డెంట్ డా.విజయలక్ష్మి వివరణ కోరగా వీధిలో పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శి హాసన్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు రమణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు చంద్ర,గంగాధర్ శీను,విజయ్,సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆకలి కేకలు..!

విశాలాంధ్ర-గుడిబండ: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం నాణ్యతగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అయితే గుడిబడ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని విద్యార్థులకు మంచి నాణ్యమైన మధ్యాహ్న భోజనంలో పురుగులుతో కూడిన అన్నం పప్పు సాంబారు రసం విద్యార్థులకు అందిస్తున్నారు. ఇదే విషయాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీలకు ఎన్నిసార్లు విద్యార్థులు తెలియజేసిన వారు నిత్యం పెడచెవి పెడుతున్నట్లు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎంపీడీవో,తాహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగి శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో తహశీల్దార్ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన తహశీల్దార్ చరవాణి ద్వారా మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేయడంతో విద్యార్థులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో తమ కడుపు కొడుతున్నారని. మేమందరం వివిధ గ్రామాల నుండి ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు కళాశాలలోనే ఉంటామని మధ్యాహ్న భోజనం నిర్వాహకులు మంచి నాణ్యమైన ఆహారాన్ని అందించి మా ఆకలిని తీర్చాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇదే విషయంపై మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ రెడ్డి ని వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై విచారణ చేసి మధ్యాహ్న భోజనం నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా బస్ షెల్టర్

విశాలాంధ్ర-గాండ్లపెంట: మండలంలోని మలమీద పల్లి గ్రామంలో ఉన్న బస్ షెల్టర్ ఆకతాయిల అడ్డాగా మారిందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో కొందరు యువకులు బస్ షెల్టర్ వద్దకు చేరుకొని మద్యం సేవిస్తూ బాటిళ్లను అక్కడే పగుల గొట్టడం, చెత్తగా వదిలిపెట్టడం రోజువారీ వ్యవహారంగా మారిందని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితులతో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు బస్సుల కోసం ఇక్కడ వేచి ఉండటానికి భయ పడుతున్నారని తెలిపారు. ప్రజల డబ్బులతో నిర్మించిన ప్రజా వసతులు ఇలా నిరుపయోగంగా మారిపోవడం బాధాకరమని గ్రామస్థులు పేర్కొన్నారు.స్థానికులు అధికారులు తక్షణమే స్పందించి ఆకతాయిలపై చర్యలు తీసుకోవడంతో పాటు బస్ షెల్టర్‌ను శుభ్రపరిచి పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓలు రాజేశ్వరి, గోపాల్ నాయక్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ పెద్దన్న పాల్గొన్నారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం విద్యార్థుల ద్వారా ర్యాలీని నిర్వహించారు. తదుపరి గ్రంథాలయ బ్రోచర్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ముత్యాలప్ప, ఎల్ఐసి ఏజెంట్ నాగరాజు, గ్రంథాలయ సిబ్బంది రాముల నాయక్ సరస్వతమ్మ గంగాధర్, రాజారెడ్డి, కేశవ, శ్రీకాంత్ అధిక సంఖ్యలో పాఠకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా కె.దామోదరమ్మ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం మండల పరిషత్ నూతన ఎంపీడీవోగా కె.దామోదరమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గార్లదిన్నె డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న కె.దామోదరమ్మను ఇక్కడ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ న్యాయం చేస్తానన్నారు.

పలు అభివృద్ధి పనులకు భూమి పూజ : ఎంపీ

విశాలాంధ్ర-రొద్దం: హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి శుక్రవారం చిన్నమంతురు గ్రామంలో ఆంజనేయ స్వామి ప్రాంగణంలో, పది లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఇదే సందర్భంగా మండల కేంద్రం రుద్దం బీసీ కాలనీ మసీదుప్రాంతంలో రూ.6లక్షల 50 వేల ఎంపీ నిధులతో మినీ శుద్ధ జల కేంద్రాని నిర్మాణాన్నికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున అభిమానులు నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్

విశాలాంధ్ర-కదిరి: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నిజాం వలి కాలనీలో ప్రజా అర్జీ సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపికగా వింటూ వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. అత్యధికంగా అర్జీలు వచ్చాయని, భూ ఆక్రమణలు,భూమి ఆన్లైన్ సమస్యలు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు సంబంధించి ఉన్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ మురళీ కృష్ణ,పవన్ కుమార్ రెడ్డి,పర్వీన్ భాను, దిల్షాద్ దున్నిసా,రాజ శేఖర్ ఆచారి, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని శుక్రవారం ఏపీ రైతు సంఘం నాయకులు తహసీల్దార్ దేవేంద్ర నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు పండించే మొక్కజొన్న, వరి,వేరుశెనగ,పంటలను సమీపంలోని పట్టణాలకు తీసుకువెళ్లి అమ్ముకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పని అని,ఒక్కోసారి పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉందని తెలిపారు. స్థోమత లేని రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ప్రభుత్వమే రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. కోశాధికారి స్వామిరెడ్డి,చిన్న మల్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా రామకృష్ణ

విశాలాంధ్ర-గాండ్లపెంట: గాండ్లపెంట మండల నూతన ఎంపీడీవోగా రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్లచెరువు మండలంలో ఏవోగా పనిచేసిన ఆయన పదోన్నతిపై గాండ్లపెంట మండలానికి ఎంపీడీవోగా నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు నీటి సమస్యలు సహా ఏ ఇతర సమస్యలైనా తమ దృష్టికి తీసుకువస్తే, త్వరితగతిన చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-పెనుకొండ: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుట్టూరు నందు శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆటల పోటీలు నిర్వహించారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ఉపన్యాసం తదనంతరం ఎఫ్ ఎ1, ఎఫ్ఎ2 పరీక్షలందు అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, పాఠశాలకు బాగా హాజరైన విద్యార్థులకు బహుమతులు అంద చేయడం జరిగింది. తదనంతరం తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థుల చేత కేక్ కట్ చేయించారు.

ఆర్టీసీ బస్సుకి ప్రమాదం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కియా సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది, అనంతపురం వైపు నుండి హిందూపురం పైవు వెళున్న ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న కంటైనర్ ను ఢీ కొట్టింది, ఈ ప్రమాదంలో 9 మంది గాయం ద్దారు. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. గాయపడిన ప్రయాణికులను 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సంఘటనపై కియా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఊపిరి పోసిన ప్రత్యేక బృందం

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యాశాఖ ప్రత్యేక తనిఖీ బృందం పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించడంతో ఎస్ఎంసి సమావేశానికి వినూత్నంగా ఉత్సాహం నెలకొంది. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల నిర్వహణ, మౌలిక వసతులు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష జరిపారు.ఎస్ఎంసి సమావేశంలో తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిపై తమ అభిప్రాయాలు, ఎదురవుతున్న సమస్యలను వివరించి, కీలక అంశాలను ప్రత్యేక తనిఖీ బృందం దృష్టికి తీసుకువచ్చారు. బోర్డు మీదే బోధించాల్సిన పాఠాలను క్లాస్ వాట్సాప్ గ్రూప్‌లో వదుల సంఖ్యలో పేపర్ల రూపంలో పంపుతున్నారని దీనివల్ల దీనివల్ల పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పేరెంట్స్ మండిపడ్డారు. పిల్లలు పాఠశాలకు వచ్చి నేర్చుకోవాల్సిన పాఠాలు ఇంటి మీద పడుతున్నాయని, స్మార్ట్ ఫోన్లు లేని వారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. వాట్సాప్ హోంవర్క్ పేరుతో చిన్నపిల్లలకు అనవసర భారాన్ని మాకు వద్దని తరగతి గదిలోనే పాఠాలు బోధించే విధానాన్ని కట్టుదిట్టం చేయాలని వారు కోరారు. పనికి బృందం విద్యార్థుల హాజరు శాతం, బోధనా విధానం, పాఠశాల శుభ్రత, టాయిలెట్ సదుపాయాలు, తాగునీరు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను ప్రత్యేక బృందం పరిశీలించి, రికార్డుల నిర్వహణ పద్ధతిని కూడా బృంద సభ్యులు సూక్ష్మంగా ఆరాతీశారు.పాఠశాలలో కొరతగొన్న బెంచీలు, ఆట సామగ్రి లేకపోవడం వంటి సమస్యలను ఎస్ఎంసి సభ్యులు ప్రస్తావించగా, బృందాధికారులు వీటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల చదువుతీరు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ సమావేశానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాల అభివృద్ధిపై చర్చించారు. పాఠశాల ప్రగతికి అందరూ కలిసి పనిచేస్తామని ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్‌సీసీలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులకు ఎన్సిసి శారీరిక పరీక్ష-6, ఆంధ్ర ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ మోనిష్ సుబ్బ ఆదేశాల మేరకు అధికారి ఎస్ఎం బల్బీర్ సింగ్, పి ఐ సిబ్బంది మునీంద్ర, దత్త, సుబేదార్ కైలాస్ బ్యాంకర్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మాయిలకు ఫిజికల్ టెస్ట్‌కు లెఫ్టినెంట్ పావని అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ జరపడం జరిగిందన్నారు. ఇది ఒక గొప్ప అవకాశం అని యువతలో న్యాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అనేది తెలిపారు. ఎన్సిసి విద్యార్థులను మంచి జట్టు సమిష్టి కృషి సమయ నిర్వహణ సమస్య పరిష్కార నైపుణ్యానులకు సిద్ధం చేస్తుందని తెలిపారు. అంతేకాకుండా ధర్మవరం పట్టణంలో కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఎన్సిసి ఉన్న ఏకైక డిగ్రీ కళాశాల మా పాఠశాల అని తెలిపారు.

సత్య సాయి శతజయంతి ఉత్సవాలకు కట్టుదిట్టమైన బందోబస్తు

విశాలాంధ్ర-పుట్టపర్తి: శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ తోపుడుబండ్ల, వ్యాపారులు, హోటల్లో నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలన్నారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్న నేపథ్యంలో పట్టణంలో గణేష్ కూడలి నుంచి సత్యమ్మ ఆలయం వరకు పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారన్నారు. పుర ప్రజలు,వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశం కావడం జరిగింది అన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఎట్టి పరిస్థితులను రోడ్లపై తోపుడుబండ్ల వ్యాపారులు వ్యాపారాలు నిర్వహించొద్దని సూచించామన్నారు. వారికోసం చిత్రావతి రోడ్లు ఏర్పాటు చేసిన స్థలంలో వ్యాపారాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా హోటల్ నిర్వాహకులు నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఈ ప్రాంతాల్లో హోటళ్లలో సిలిండర్లను నిల్వ ఉంచకూడదన్నారు. నిత్యవసరాలు అందించేందుకు వాహనాలు ఈ ప్రాంతంలో కాకుండా మిగిలిన మార్గాల ద్వారా పట్టణంలోకి రావచ్చున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ శివాంజనేయులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఆర్డీవో

విశాలాంధ్ర-పుట్టపర్తి: బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆర్డీవో సువర్ణ పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగమైన జిల్లా బాలల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుంచినే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు.ఆ లక్ష్యం దిశగానే మన ప్రయత్నాలు కొనసాగినట్లయితే విజయవంత మవుతామన్నారు. ఉత్తమ చదువులో ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఆర్డిఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. నాగలక్ష్మి ప్రొటెక్షన్ ఆఫీసర్, మురళీధర్ ప్రొటెక్షన్ ఆఫీసర్, శివ జ్యోతి ఇన్చార్జి ప్రిన్సిపల్, శివలత, వనజాక్షి ,ఆనంద్, లక్ష్మీ ప్రసన్న మహాత్మ జ్యోతిరావు పూలే ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలోని స్థానిక మురళి ఇంగ్లీష్ మీడియం పాఠశాల,శ్రీ లక్ష్మీ విద్యా నికేతన్ పాఠశాల శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాల అన్ని ప్రాథమిక మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.తొలుత భారతదేశం తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా పాఠశాలలో ఆటలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్ర,వారి ఆశయాలను విద్యార్థులు అలవర్చుకొని మంచి లక్షణాలు,కలిగి నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదిగి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

ఘనంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేశకాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, గణేష్, అనిల్, వెంకటేష్, రామాంజనేయులు, యుగంధర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

దేశానికి సేవ చేయడం అలవర్చుకోవాలి.లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు. హెడ్మాస్టర్ రామ క్రిష్టప్ప. దేశానికి సేవ చేయడం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు, హెడ్మాస్టర్ రామకృష్ణప్ప తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం బాలల దినోత్సవ ప్రాధాన్యత గూర్చి వారు విద్యార్థులకు వివరించారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి వెంకటేష్ కుమార్, లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వెంకటస్వామి, సీనియర్ లైన్స్ క్లబ్ సభ్యులు మెటుకులకుల్లాయప్ప, గోశే రాధాకృష్ణ, సాగా సురేష్, రాజీవ్‌లు పాల్గొన్నారు.

58వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఘనంగా 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం మరియు పిల్లల దినోత్సవం వేడుకలు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా నెహ్రూ జయంతి పిల్లల దినోత్సవంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలని కొనియాడారు. చివరగా పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు.. జనగణ మన జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించారు.. ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ శేషాచలం, హర్షవర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి గ్రంథాలయ అధికారి ఆర్. మల్లికార్జున ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారవోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-నల్లమాడ: మండలం కేంద్రములోని గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అధికారి శకుంతల బాయి ఆధ్వర్యంలో 58 గ్రంథాలయ వారవోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వ తేది వరకు రోజువారి గా వారవోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిని విద్యార్థి, విద్యార్థులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక శ్రీ జ్యోతి హై స్కూల్ నందు బాలల దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా, తొలుత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మిడతల లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ బహుమతులను పాఠశాల విద్యార్థి జంపుల పార్థు నందన్ తల్లి శ్రీమతి స్వరూప స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ పెద్దిరాజు, అనిల్ వెంకటపతి, శంకరయ్య, ధర్మ, తేజ గౌడు, మారేష్, రఫీ, పరశురాం, లక్ష్మి, ధనలక్ష్మి, సువర్ణ, గీత, పర్వీన, వీణ, భార్గవి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి మార్గదర్శకులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,అంగన్వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవాన్నిశుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి చాచా జవహార్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,నేటి బాలలే రేపటి మార్గదర్శకులు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.

అక్షరాస్యతతోనే అభివృద్ధి

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రత్యేక శిబిరం 4వ రోజున మంగాపురం గ్రామం నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.జయప్ప ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణ ప్రాంగణం శుభ్రంచేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని వృద్ధ గిరిజన మహిళలకు అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి వారికి కనీసం వారి పేరును రాయడం నేర్పించారు. తదుపరి అంగన్వాడి సెంటర్‌లో గల చిన్నారులకు బాలల దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు.అధ్యాపకులు రామన్న, చంద్రమోహన్, ప్రతాప్, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ చక్కర వ్యాధి దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ చక్కర వ్యాధి దినోత్సవంను సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు పుల్లయ్య, రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి, హెచ్డిఎఫ్సి సభ్యుడు శంకరపు నర్సింహులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ చక్కర వ్యాధి యొక్క లక్షణాలు, వాటి నివారణ గూర్చి వైద్యులకు, ఇబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా దయాబటిక్‌ను అదుపులో ఉంచుకోవడం గూర్చి కూడా వివరించారు. కంటి మీద పడే దుష్ప్రభావాలను గూర్చి కూడా వివరిస్తూ దృశ్య శ్రవణ రూపంలో వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు, హెడ్ నర్సులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగి మృతి
సంతాపం తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం ఆర్టీసీ డిపోలో హామర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న దేరంగుల రమణ కుమార్ (55 సంవత్సరాలు) గుండెపోటుతో మృతి చెందారు. వివరాలకు వెళితే ఈనెల 13వ తేదీ రాత్రి అనుకోకుండా ఛాతి నొప్పి రావడంతో, పట్టణంలోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు అందించగా, వైద్యుల సలహాల మేరకు బెంగళూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న డిపో మేనేజర్ సత్యనారాయణ, ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ఎంయు యూనియన్, తదితర యూనియన్ నాయకులు, ఉద్యోగులు, మిత్ర బిందం ఇంటికి చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. గత 30 సంవత్సరాలకు పైగా ధర్మారం ఆర్టీసీ డిపోలో మంచి గుర్తింపు పొందడం జరిగిందని పలువు ఉద్యోగ నాయకులు తెలిపారు. ఇంతటి దుర్వార్త వింటామని తాము కలలో కూడా ఊహించలేదని తెలిపారు. ఇంకను ఏడు సంవత్సరముల సర్వీస్ ఉందని వారు తెలిపారు. మృతులకు భార్య వనజతోపాటు కుమారుడు యశ్వంత్ సాయి కలరు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని తెలిపారు.

ఉద్యోగి మృతి పట్ల సంతాపం : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం ఆర్టీసీ డిపోలో రమణ కుమార్ గుండెపోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలుపుతూ స్వయంగా వారి ఇంటికి వెళ్లి తన సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

డీసీ ఈవిగా గోపాల్ నియామకం

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లా సాధారణ పరీక్షల మండలి సెక్రటరీగా ఉన్నత పాఠశాల హెచ్ఎం గోపాలను, నియమించారు. జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప, ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు బాధ్యతలు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఎంపీడీవోగా జి.గంగాధర్ నియామకం

విశాలాంధ్ర - అగళి : మండలం ఎంపీడీవోగా జి.గంగాధర్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గుడిబండ ఏఓ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పైన అగళి ఎంపీడీవోగా బదిలీ పై వచ్చారు. మండల అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈసందర్భంగా ఆయనకు ఎంపీడీవో కార్యాలయపు సిబ్బంది పూలమాలలు వేసి శాలవారితో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజేంద్రప్రసాద్,జూనియర్ సహాయకులు అమృతవల్లి, మండల హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ రాజు,పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్, పని కుమార్,జీవన్, మహేష్, రాజునాయక్, ఆర్డబ్ల్యూఎస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 15, నవంబరు 2025

రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కూడేరు : ఈనెల 27,28, తేదిలలో గార్లదిన్నె జరుగు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 13వజిల్లా మహాసభను జయప్రదం చేయా లని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం కూడేరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద రైతు సంఘం జిల్లా మహాసభ పోస్టర్స్ విడుదల చేచారు. వారు మాట్లాడుతూ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్, జిల్లా రైతు సంఘం నాయకులు, జిల్లా నలుమూలల నుండి రైతు ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సంఘం మండల కార్యదర్శి వీరప్పమండల అధ్యక్షులు కదధరకుంట వెంకటేష్ స్థానిక నాయకులు పెద్దన్న రాజు. రామన్న. సంజీవులు మల్లికార్జున. తదితరులు పాలుగోన్నారు.

ఎన్‌జీవో నూతన అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఎన్జిజిఓ కార్యాలయంలో శుక్రవారం తాడిపత్రి తాలూకా ఎన్‌జీవో అసోసియేషన్ బాడీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎన్నికల కోసము ఎన్‌జీవో అనంతపురం జిల్లా శాఖ నుండి ముగ్గురిని ఎలక్షన్స్ ఆఫీసర్ గా ఎలక్షన్ ఆఫీసర్‌గా మహేశ్వర్ రెడ్డి ఓ ఎలక్షన్ ఆఫీసర్గా వెంకటేష్ బాబు అబ్జర్వ్ గా ప్రవీణ్ కుమార్ విచ్చేశారు. తాలూకా బాడీ నందు 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడిపత్రి ఎన్‌జీవో అధ్యక్షుడిగా వాసు మూర్తి యాదవ్, సహా అధ్యక్షుడుగా శ్రీనివాసులు, సెక్రటరీగా లక్ష్మీదేవి, కోశాధికారిగా కె. సురేష్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే తాడిపత్రి మహిళా విభాగం చైర్మన్ గా సువర్ణ కో చైర్మన్గా వై.ఆర్. శ్రీవాణి సెక్రటరీగా బాలామణి తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, స్టేట్ ఉపాధ్యక్షులు మాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా మహిళా వింగ్ చైర్మన్ జమ్మిలా బేగం పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరా సహాయంతో పోలీసుల నిఘా

విశాలాంధ్ర - విడపనకల్లు: విడపనకల్లు మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు డ్రోన్ కెమెరాతో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచిన పోలీసులు. మండల కేంద్రంలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రా ంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలాలకు వెళ్లకుండా తాము ఉన్నచోటు నుంచే పసిగడుతున్నారు. ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని ఎస్సై జి.ఖాజా హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవాభావాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: నేటి తరం విద్యార్థులు విద్యార్థి దశనుంచే సేవాభావాలు దశనుంచే సేవ భావాలు అలవర్చుకోవాలని అభయ ఫౌండేషన్ ఫౌండర్ బాలచందర్ తెలిపారు. శుక్రవారం బుక్కపట్నం మండలంలో జెడ్ పి హెచ్ గర్ల్స్ డైనింగ్ హాల్ చుట్టూ ఐరన్ గ్రిల్,12 ఫాన్స్,12 లైట్స్,కోసం 2 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగింది, సిద్ధరాంపురం జెడ్ పి హెచ్ స్కూల్‌లో రెండు తరగతి గదులు ఐరన్ డోర్స్,విండో డోర్స్,బుక్స్ నిల్వచేసుకొనడానికీ 4 బుక్ రాక్స్,లను 1,22,125 రూపాయలుతో ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తచెరువు మండలములో కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఆడిటోరియంలో 12 ఫాన్స్,12 లైట్స్,బుక్ రాక్స్ 4 వీటికోసం రూ.80,161 రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగింది, కొత్తచెరువు జెడ్ పి హెచ్ స్కూల్ (బాలురు) మైక్ సెట్ రూ.26వేలు ఏర్పాటు చేయడం జరిగింది,కొత్తచెరువు మండలం కొడపగానిపల్లి జెడ్ పి హెచ్ స్కూల్‌లో 3 బుక్ రాక్స్ ను 25,829 రూపాయలు తో ఏర్పాటు చేయడం జరిగింది. పుట్టపర్తి మండలం బీడుపల్లి జెడ్ పి హెచ్ స్కూల్‌లో ఓపెన్ ఆడిటోరియం లో 12 ఫాన్స్,12 లైట్స్‌ను రూ.46,275 రూపాయలుతో ఏర్పాటు చేయడం జరిగింది,పుట్టపర్తి మండలం ఎనుమలపల్లి జెడ్ పి హెచ్ స్కూల్ టాయిలెట్స్ రూఫ్ నిర్మాణం కోసం 52220 రూపాయలుతో ఏర్పాటు చేశారు,పుట్టపర్తి జెడ్ పి ఎచ్ స్కూల్‌లో డైనింగ్ హాల్ చుట్టూ ఐరన్ గ్రిల్,12 ఫాన్స్,12 లైట్స్ టాయిలెట్స్ డోర్స్‌లను 2,23,158 రూపాయలుతో ఏర్పాటు చేసారు. ఉరవకొండ స్కూల్ లో శ్రీ సత్యసాయి సాయి బాబా బాల్యం చదివిన స్కూల్ లో 250 బెంచ్స్ ను 10,00000/- లక్షలతో ఏర్పాటు చేశారు. మొత్తం 9 పాఠశాలలకు 17,49,762/- అభయ ఫౌండేషన్ ద్వారా ఖర్చు చేసి విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, పట్టణంలో ఎన్జీవో హోంలో విద్యార్థి సంఘాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి,చంద్ర శేఖర్ రెడ్డి, నరసింహమూర్తి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. దానితోపాటు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ హాస్టల్స్ సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అసౌకర్యాలనడుమ నడిపిస్తున్నారని, వీటికి స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల ఆవరణ లోనే మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, హాస్టల్స్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకొని ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమస్యలను పరిష్కారం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘం నాయకులు రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు భరత్, చంద్ర, ఆఫ్రిద్, అనుదీప్, పవన్, నాగేంద్ర, యశ్వంత్, మహేష్, నజీర్, పనింద్రలు పాల్గొన్నారు.

పంట నమోదు జాబితాను సరిచూసుకోండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పుట్లూరు మండలంలోని ఖరీఫ్ 2025 డిజిటల్ పంట నమోదు పూర్తి-పంట వివరాలు అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద నోటీస్ బోర్డ్ లో జాబితాను ఏర్పాటు చేశాము ప్రతి రైతు సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కాత్యాయిని రైతులకు సూచించారు. శుక్రవారం ఈ సందర్భంగా ఏవో కాత్యాయిని మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించిన అన్ని సర్వే నంబర్లను డిజిటల్ పంట నమోదులోనికి తీసుకొచ్చారు. రైతు సాగు చేసిన అన్ని పంటలు, బీడుగా ఉన్న భూములు అన్ని కూడా నమోదు చేశారు. ఈ జాబితా మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో సామాజిక తనిఖీ కొరకు పొందు పరచాము. రైతులందరూ తమ సర్వే నంబర్లను పంట వివరాలను సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని రైతులకు తెలియజేయడమైనది. మీ వివరాలు ఏవైనా తప్పుగా నమోదు అయి ఉంటే, మూడు రోజులలో తెలియజేస్తే మీ వివరాలు సరి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మండల కమిటీల నియామకాలెప్పుడు..?

టీడీపీ కార్యకర్తల ఆవేదన

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గంలో మండలాల కమిటీల నియామకాల్లో టీడీపీ కార్యకర్తల్లో ఆవేదన మొదలైందని, శింగనమల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుండి మండల కమిటీలను మండల హెడ్‌క్వార్టర్స్‌లో కార్యకర్తల సమక్షంలో మీటింగ్ నిర్వహించి నియమించడం సంప్రదాయంగా వస్తున్నదని, అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పోలీసుల సమక్షంలో పార్టీ నియామకాలు మండల కమిటీలు జరుగుతున్న తీరు చూసి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కార్యకర్తల సమక్షంలోనే మండల కమిటీ నియామకాలు జరిపేది. కానీ ఈసారి గెస్ట్ హౌస్‌లో, అది కూడా పోలీసుల సమక్షంలో జరగడం పట్ల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధినాయకులు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ తరచూ పార్టీ కార్యకర్తలే పార్టీకి బలమనిఅన్ని నిర్ణయాలు కార్యకర్తల సమక్షంలోనే జరగాలని చెబుతారు. అయితే ఇక్కడ మాత్రం పెద్దలమాటలను మూట కట్టి నీటిలో వేసి అందుకు భిన్నంగా మండల నియామకాలు జరుగుతున్నాయని, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శింగనమలనియోజకవర్గం పరిస్థితులపై పార్టీ అధినాయకులు దృష్టి పెట్టి, ఇప్పటికైనా మండల కేంద్రాల్లో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి కమిటీ నియామకాలు చేస్తారా? లేక గెస్ట్ హౌస్‌లో ఉన్నవారే తమకు నచ్చిన వారిని ఎంపిక చేసి పంపిస్తారా? అని అయోమయంలో ఉన్నామని కార్యకర్తలు మదన పడుతున్నారు.
ఓటు బ్యాంక్ కోసం కార్యకర్తలు అవసరం, కానీ కమిటీ నియామకాలు వస్తే గెస్ట్ హౌస్‌లో కూర్చొని నిర్ణయాలు చేయడం సరికాదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ అధినాయకులు ఈ విషయాన్ని గుర్తించి, మండల కేంద్రాల్లో కార్యకర్తల సమక్షంలోనే కమిటీ నియామకాలు జరగాలని శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : జాతీయ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 14న, మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తారని ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజాసమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి అన్నారు. పిల్లల హక్కులు, విద్య, సంక్షేమంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. నెహ్రూ వేషధారణతో వచ్చిన గొర్తి వెంకట్ కు విద్యార్థులు వినూత్నంగా స్వాగతం పలికారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం కక్కలపల్లి ప్రాథమిక పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పిల్లలను అమితంగా ప్రేమించేవారన్నారు. అందుకే ఆయనను 'చాచా నెహ్రూ' అని పిలుస్తామన్నారు. గతంలో భారతదేశంలో గతంలో నవంబర్ 20న బాలల దినోత్సవాన్ని నిర్వహించేవారని, ఇది ఐక్యరాజ్య సమితి బాలల దినోత్సవానికి అనుగుణంగా ఉండేదని చెప్పారు. 1964లో నెహ్రూ మరణం తర్వాత, పిల్లల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతకు నివాళిగా ఆయన పుట్టినరోజు అయిన నవంబర్ 14కి మార్చారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ప్రపంచ బాలల దినోత్సవాన్ని నవంబర్ 20న జరుపుకుంటాయన్నారు. ఇది ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ప్రకటనను గుర్తుచేస్తుందన్నారు. అనంతరం పిల్లలందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

హరీష్ బాబు కారు కూతులు కూస్తే ఉరుకోం..!

విశాలాంధ్ర-ధర్మవరం: మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పై వైఎస్ఆర్సిపి నాయకులు ఫైరయ్యారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ హరీష్ బాబు నువ్వు చేసిన తప్పులకు గగ్గోలు పెట్టుకుని ఏడ్చే రోజు దూరంలో లేదు అని, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై నోటికొచ్చినట్లు కారు కూతలు కూస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమని నాలుక కోస్తామని. వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి శ్రీనివాసులు, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణరెడ్డి, ఎస్టీసెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవరకొండ రమేష్, ఎస్సీసెల్ నాయకుడు నారాయణస్వామిలు హెచ్చరించారు. ఇటీవల మంత్రి కార్యాలయ ఇన్చార్జిగా చెప్పుకుంటున్న హరీష్ బాబు ఎక్కడి నుంచో ధర్మవరానికి వచ్చి బీజేపీ నాయకుడిగా చెప్పుకుంటూ దందాలు చేస్తూ, ప్రజల్ని పీడిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ జగన్ కేతిరెడ్డి పై ఇష్టానుసారం అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించారు. ఆర్ఎస్ఎస్ వాదినని చెప్పుకుంటూ తిరిగే హరీష్ బాబు తమ నాయకులపై ఇష్టానుసారం మాట్లాడటం వాళ్ల దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి వారిని మంత్రి సత్యకుమార్ అనుచరులుగా పెట్టుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు, రోగులకు ఉచిత విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు అని, అయితే ప్రస్తుత ప్రభుత్వం పీపీపీ విధానంతో వాటిని ప్రైవేట్ పరం చేసి పేదల కడుపు కోస్తోందని మండిపడ్డారు. ఈ విషయాన్ని కేతిరెడ్డి ప్రజలకు వివరిస్తే హరీష్ బాబు ఇష్టానుసారం కారుకూతలు కూయడం దారుణమన్నారు. 1989లో జూబ్లీహిల్స్‌లో అపోలో మెడికల్ కాలేజీకి ప్రభుత్వం ఇచ్చిన స్థలానికి పీపీపీ నిబంధనల ప్రకారం ఇన్‌పేషెంట్లకు 10 శాతము, ఔట్‌పేషెంట్లకు 40 శాతము ఉచిత వైద్యం ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటివరకూ అది అమలుకాలేదని వారు మండిపడ్డారు. భవిష్యత్తులో మీ పీపీపీ విధానం కూడా ఇలాగే ఉంటుందన్నారు. దేశంలో బీజేపీ పాలిత 17 రాష్ట్రాల్లో మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానం ఎందుకు పెట్టలేదని వారు ప్రశ్నించారు. ధర్మవరం నియోజకవర్గంలో ఏడాదిన్నర కాలంలో ప్రజలకు అవినీతి, అక్రమాలతో నరకం చూపిస్తున్నారని వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. కాలువల పూడికతీత పేరుతో రూ.94 లక్షలు ఖర్చు పెట్టి భారీ అవినీతి చేశారని, షాపుల ముందర కాలువలు పగలగొట్టి వ్యాపారులు రూ.30 వేల వరకూ నష్టపోయారన్నారు. కొత్త ఇళ్లు నిర్మించుకోవాలంటే ప్లాన్ అప్రూవల్స్‌కు ముడుపులు తప్పడం లేదని, చెత్త సేకరణలోనూ భారీ అవినీతి జరుగుతోందని విమర్శించారు. ఇంతటి అవినీతి పాలన ధర్మవరం ఎప్పుడూ చూడలేదన్నారు. ధర్మవరం ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే ఏదైనా మంచి చేస్తారని భావించారు. కానీ శివానగర్-కదిరిగేట్ రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ (ఆర్‌వోబీ)లో కేతిరెడ్డి చేసిన పనులే తప్ప కొత్తగా ఒక్క పిల్లర్ కూడా వేయలేదన్నారు. గుంతలమయమైన రోడ్లు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, చెత్త పాలనుఇవే బీజేపీ పాలన ఫలితమని అన్నారు. మంత్రి సత్యకుమార్ ఇప్పటికైనా గ్రహించి, నోటికొచ్చినట్లు మాట్లాడే అనుచరులను అదుపులో పెట్టాలని, లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. తమ నాయకుడు సంస్కారం నేర్పినందునే ఇప్పటికీ శాంతిగా మాట్లాడుతున్నామని, పరిస్థితులు మార్చుకుంటే వేరేలా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోయరమాదేవి, నాయకులు కత్తెపెద్దన్న, ఏలకుంట్ల లక్ష్మీనారాయణ, బడన్నపల్లి నర్సింహులు, కుణుతూరు గోపాల్, వెంకటరమణస్వామి తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ నిషేదిత చట్టం పగడ్బందీగా అమలు చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టం పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి దేవి పేర్కొన్నారు. స్థానిక వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నివారణ చట్టంపై జిల్లాలో పనిచేస్తున్న ఆరోగ్య విద్య బోధన సిబ్బంది తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ఈ సందర్భంగా డాక్టర్ ఈ. బి దేవి మాట్లాడుతూ... స్కానింగ్ సెంటర్స్‌ని చెక్లిస్ట్ ప్రకారంగా స్కానింగ్ సెంటర్లను సందర్శించి లోపాలను గుర్తించి నిర్వహణ విధానాలను నమోదు చేసి తగిన చెక్ లిస్టులను కార్యాలయంలో అందించాలని ఆదేశించారు. బాల్య వివాహాలు టీనేజ్ ప్రెగ్నెన్సీలను గుర్తించి వాటి యొక్క అనర్థాలను కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జయలక్ష్మి , డాక్టర్ విష్ణుమూర్తి, డెమో నాగరాజు, హెచ్ ఈఈ ఓ త్యాగరాజు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, గంగాధర్, వేణు, విజయ్, వెంకటేష్, కిరణ్, లీగల్ కన్సలెంట్, ఆషారాణి, తదితరులు పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ పేరేడే క్యాంపుకు జేఎన్టీయూ విద్యార్థి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో శుక్రవారం ప్రీ రిపబ్లిక్ పేరేడే క్యాంపుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పి.హర్షి, కృష్ణను, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.అపర్ణని ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు వీసీ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్ కృష్ణయ్య, ఓఎస్‌డి వీసీ ఎస్. దేవన్న అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాలంటీర్లును, మరెన్నో విజయ స్వప్నాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్. శారద పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-కూడేరు: ఉరవకొండ క్లస్టర్ ఏపీడి,విజయ్ కుమార్ కూడేరు మండలం ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉపాధి కూలీలందరికీ ఈ-కేవైసీ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని, ఫారం పాండు, సోక్ పిట్స్,కంపోస్ట్ పిట్స్, హౌసింగ్ 90రోజులకు సంబంధించి బ్యాలెన్స్ పని దినాలు పూర్తిచేయాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు,మిగిలిన అంశాలలో కూడా ప్రోగ్రెస్ కనబరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, ఈసి,రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు, మండల స్థాయి ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ ఉద్యోగుల కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-రాప్తాడు: మండల కేంద్రంలోని పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం వద్ద ఉన్న పార్కులో నేడు ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ బి.విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు. విశిష్ట అతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ముఖ్య అతిథులుగా మండలంలోని ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు వన పూజ (ఉసిరి)కార్యక్రమం, 11:30 గంటల వరకు పరిచయ కార్యక్రమం, మధ్యాహ్నం ఒక గంట వరకు ఉద్యోగుల ఆటల పోటీలు, 1.00గంట నుంచి 2గంటల వరకు సహపంక్తి భోజనాలు, మూడు గంటలకు బహుమతుల ప్రధానం, ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

ఆపదమిత్ర మాస్టర్ ట్రైనర్ పరమేష్‌కు సన్మానం

విశాలాంధ్ర-రొళ్ల: ఏవైనా విపత్తులు కానీ,ప్రమాదాలు కానీ సంభవించినప్పుడు అనేక విధాలుగా ప్రాణ నష్టం,ఆస్తి నష్టం సంభవించి అభివృద్ధి కాస్త తిరోగమనం పట్టి అనేక కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ ప్రమాదాలను విపత్తులను ఎదుర్కోవడానికి సమాజాన్ని సంసిద్ధం చేసి,నష్ట తీవ్రతను తగ్గించాలని భారత జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయంతో ఒరిస్సాలోని భువనేశ్వర్లో ఒడిస్సా రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 21 రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 52మంది ఆపద మిత్రులకు"ఆపదమిత్ర మాస్టర్ ట్రైనర్లు"గా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా నుండి రొళ్ళ మండలం రత్నగిరి గ్రామానికి చెందిన పరమేష్ పాల్గొని విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన విషయం తెల్సిందే.కావున సమాజ సేవకై ఈ శిక్షణ పొందిన పరమేష్ ను స్థానిక శ్రీ లక్ష్మీ విద్యా నికేతన్ పాఠశాల ఆవరణంలో పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ తొ పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ గారు మాట్లాడుతూ అందరూ వ్యక్తిగతంగా ఆలోచిస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి సాధించడం మంచిదే కానీ మానవుడు సంఘజీవి కావున ప్రతిఒక్కరూ సామాజిక స్పృహ కలిగి సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి సామాజిక అభివృద్ధికి కృషి చేయాలి ఇలా సామాజిక సంరక్షణాభివృద్ధికి మేము ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని వారు తెలిపారు.

పలు కార్యక్రమాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ 92.5 కోట్ల రూపాయలతో 38వార్డులలో చేయబోయే అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం కోసం హిందూపురంకి విచ్చేయుచున్నారని, ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని, మున్సిపల్ కార్యాలయంలో, ఆర్పీలతో శుక్రవారం మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, చరిత్రలో ఇంతకు ముందు ఎప్పుడూ, అభివృద్ధి పనుల కోసం ఇంత పెద్ద నిధులు రాలేదని, మన బాలయ్య హిందూపురం రూపురేఖలు మార్చడం కోసం 92.5 కోట్ల రూపాయలు తీసుకురావడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. కనుక అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టిఎంసి గంగులయ్య, టీడీపీ నాయకులు అమరనాథ్, నెట్టప్ప, ప్రియా గంగాధర్, అంజి, మెప్మా సీ. ఓ. లు తోపాటు ఆర్పీలు పాల్గొన్నారు.

ధర్మవరంలో "ప్రజా దర్బార్" విజయవంతం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను సమర్పించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన అన్ని వినతులను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ప్రతి అభ్యర్థికి వారి ఫిర్యాదు నమోదు అయినట్లు రిసిప్ట్‌ను కూడా అందించడం జరిగింది అన్నారు. ప్రతి సమస్యపై మంత్రి వ్యక్తిగతంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా మా తరపున పూర్తి సమన్వయం జరుగుతుంది అని తెలిపారు.

బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం పట్ల ధర్మవరంలో సంబరాలు... బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో బిజెపి పట్టణ కార్యాలయం నుంచి కళాజ్యోతి వరకు ర్యాలీ నిర్వహించి,కళాజ్యోతి సర్కిల్‌లో బిజెపి నాయకులు టపాకాయలు పేల్చి, మిఠాయి లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ బీహార్ ప్రజలు మరోసారి అభివృద్ధి రాజకీయాలకు ఓటు వేశారు అని,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన అపార విశ్వాసమే ఈ భారీ విజయానికి కారణం అని తెలిపారు.

ప్రతి విద్యార్థి దేశం కోసం పాటుపడాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్రతి విద్యార్థి చక్కగా చదివి దేశం కోసం పాటుపడాలని పద్మ వాణి స్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య, 15వ వార్డ్ కౌన్సిలర్ బోసి అంజనమ్మ, 15వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోసి రామచంద్ర, 21వ వార్డు కౌన్సిలర్ టి.హుస్సేన్ భాష పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పద్మ వాణి స్కూల్, చేనేత కాలనీ స్కూల్లో , టైలర్స్ కాలనీ ప్రకాశం హై స్కూల్, గాంధీనగర్ ఎరుకల కాలనీ అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మొదటగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రుల నెరవేర్చాలని సూచించారు. అలాగే నెహ్రూ దేశ ప్రధానిగా ఉంటూ దేశానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావాణి స్కూల్ హెడ్ మిస్ కె. అలీమ, హెడ్మాస్టర్ హబూబ్ బాషా, అంగన్వాడి టీచర్ నాగేశ్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా సాయి నగర్లో గల సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు సిద్దయ్య గుట్టలో గల సాయిబాబా గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నరేంద్ర బాబు, ఉపాధ్యాయులు ఓం ప్రకాష్, ప్రభావతి, జ్యోతి, జాహ్నవి, సునీత, రేవతి, రాధా తదితరులు పాల్గొన్నారు.

రూప రాజా పిసిఎంఆర్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు... మండల పరిధిలోని నాగులు గ్రామం వద్దగల రూపా రాజా పీసీఎంఆర్ పాఠశాలలో భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు వివిధ క్రీడా పోటీలను మూడు రోజులుగా నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు నెహ్రూ వేషధారణ అలంకరణ సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సర్వవర్ధన్ డైరెక్టర్లు రూప రాజా కృష్ణ, జగదీష్ కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బాలల దినోత్సవం వేడుకలు... పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జాన్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ శంషాద్ బేగం ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం విద్యార్థులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగభూషణం అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆకట్టుకున్న దేశ నాయకుల వేషధారణ



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పలు పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ఇందులో భాగంగా పట్టణంలోని యశోద స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను డైరెక్టర్ పృథ్వీరాజ్ ప్రిన్సిపాల్ అనూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున పాల్గొని బాలల దినోత్సవం వేడుకల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు నాటికలు నృత్యాలు వీక్షకులను రంజింపజేశాయి. ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.
రిషి విద్యాలయ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు... పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్స్ వేడుకలను నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా శ్వేత లక్ష్మీనారాయణ పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల డీన్ భాస్కర్, సీఈఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏవో రంగారెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
కాకతీయ విద్యా నికేతన్‌లో బాలల దినోత్సవం వేడుకలు... పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ పాఠశాలల్లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ నిర్మలాదేవి డైరెక్టర్ పద్మ ఉపాధ్యాయ బృందం కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరము అని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి నడవడితో ముందుకు సాగాలని తెలిపారు. డైరెక్టర్ ఎస్. సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు, పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - అగళి : విద్యార్థి దశనుండే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి అని ఎంఈఓలు కృష్ణమూర్తి రాజు సిఎస్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఓబుళపతి,సీనియర్ ఉపాధ్యాయురాలు హసీనా భాను, ఉపాధ్యాయులు రమేష్, కావ్య, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.